# 18

# ఇచ్చుట *మీకేమి* చేయును

## (ఫిలిప్పీయులకు 4:14-20)

మన గత పాఠములో, పౌలు ఫిలిప్పీయులకు వ్రాసిన లేఖ చివరి భాగములో తాను తెలియజేసిన "కృతజ్ఞతా" వచనమును పరిశీలించుట ప్రారంభించినాము. పౌలు తన లేఖ ప్రారంభములో వారు పంపిన బహుమానమును గూర్చి ప్రస్తావించినప్పటికి చివరిదాకా వారిని అభినందించకుండా ఎందుకు ఉన్నాడని చాలా మంది ఆశ్చర్యపోయిరి. ఇది ఒక వ్యక్తిగతమైన లేఖయైయుండి చాలా కొద్ది పాటి లేఖ నియమాలను పాటిస్తుందన్న విషయాన్ని మనసులో ఉంచుకొనుడి. పౌలు వెంటనే లేఖను పుచ్చుకొనువారు తన ఉద్దేశమును తెలుసుకోవాలనుకున్నాడు, కాని అటు తరువాత పౌలు లేఖ యొక్క ముగింపులో తన కృతజ్ఞతా వచనమును ఉంచియున్నాడు.

ఒక ఉపదేశకుడు ఒకసారి తన తరగతి వారికి "కృతజ్ఞతను" తెలుపు విధానాన్ని తెలియజేసాడు. ఆయన యిలా చెప్పాడు, "కృతజ్ఞతను" "తెలిపే సాండ్‌విచ్‌ను" ఉపయోగించుడి, "కృతజ్ఞత" తెలుపండి. అది సాండ్‌విచ్‌పై గల రొట్టెముక్క. అప్పుడు ప్రాసంగిక వివరణను మధ్యలో ఉంచండి. అది సాండ్‌విచ్‌లో నిండియుండవలసినది. చివరిగా మరొకసారి "కృతజ్ఞతను" తెలుపండి. "అది ఆ సాండ్‌వించ్ యొక్క పై భాగమున యుండవలసిన రొట్టెముక్క." పౌలు ఎన్నడును "కృతజ్ఞతా సాండ్‌విచ్" అను పేరు వినియుండకపోవచ్చు, కాని పౌలు ఫిలిప్పీయులకు ఇచ్చినది అదే.

బహుశ పౌలు తన కృతజ్ఞతను వ్యక్తపరచుటలో ఆయన ఎన్నడును కృతజ్ఞతకొరకైన గ్రీకు పదమును, *eucharistia,* ఉపయోగించలేదని తెలుసుకోవటం ఆశ్చర్యమును కలిగిస్తుంది. వాస్తవానికి ఫిలిప్పీయులకు 4:10-20 ఉపయోగించిన "కృతజ్ఞత" వచనము ఆయన ఎన్నడు వ్రాయని అసాధారణమైనది. పౌలు ఆ విషయానికి ఎందుకు చేరుకొన్నాడో అర్థముచేసుకొనుట ఆర్థిక సహాయ వైఖరి కొంత తెలుసుకోవడానికి ఉపయోగించబడుతుంది.

దేవుని వాక్యం యొక్క సువార్తికులు, బోధకులు బోధనొందువారిచే సహాయమును పొందుటకు అర్హులు. వారికి ఆ హక్కు కలదని యేసు నొక్కి చెప్పాడు (లూకా 10:7). పౌలు కూడ అదే విషయాన్ని చెప్పాడు (1 కొరింథీయులకు 9:9-11, 13, 14; గలతీయులకు 6:6). ఒక సువార్తికుడు "లోక సంబంధమైన" ఉద్యోగమును కలిగియుండనప్పుడు, అతను వాక్యమును ధ్యానించుటలో, బోధించుటలో, మరియు ప్రజల యొక్క అవసరాలను బట్టి పరిచర్య చేయుటలో తన సమయమును గడుపుటకు స్వతంత్రుడు.

ఏది ఏమైనప్పటికి పౌలు తాను *ప్రస్తుతం పనిచేస్తున్న* సంఘమునుండి ఆర్థిక సహాయమును అంగీకరించుటకు యిష్టం లేదు (1 కొరింథీయులకు 9:18; 2 కొరింథీయులకు 11:7, 9; 1 థెస్సలొనీకయులకు 2:9; 2 థెస్సలొనీకయులకు 3:8 చూడు). సువార్త ప్రకటించుట అనే తన లక్ష్యం డబ్బు సంపాదించుకొనటానికని ఏ ఒక్కరు అనుకొనకూడదని పౌలు కోరుకున్నాడు (2 కొరింథీయులకు 12:14 చూడు). అపొస్తలుడు కొన్నిసార్లు డేరాలు కుట్టుటద్వారా తనకు

తాను సహాయం చేసుకొన్నాడు (అపొస్తలుల కార్యములు 18:1–3; 1 కొరింథీయులకు 4:12ఎ; 1 థెస్సలొనీకయులకు 2:9; 2 థెస్సలొనీకయులకు 3:8 చూడు).

అదే సమయంలో పౌలు తాను *యింతకు ముందు* పనిచేసిన ప్రాంతాలనుండి కూడ సహాయమును స్వీకరించుటకు యిష్టపడ్డాడు (2 కొరింథీయులకు 11:8, 9). అట్టి సహాయం ఆయన మరికొంత సమయం సువార్తను ప్రకటించులా చేసింది (అపొస్తలుల కార్యములు 18:5 చూడు). అయినప్పటికి, ఆయన తననెవరైనా "డబ్బుకొరకు సువార్త ప్రకటించుచున్నాడని" నిందించే అవకాశం కలదని తాను ఎంతో సున్నితమైన మనస్సుగలవాడిగా మిగిలిపోయాడు.

ఈ విధముగా పౌలులో ఉత్పన్నమైన ఆందోళన పౌలు ఎందుకు తాను కృతజ్ఞతను వ్యక్తపరిచాడో వివరించుటకు సహాయపడవచ్చు. ఆయన వారి యొక్క బహుమానము విషయంలో వారిని అభినందించుచున్నాడని వారు తెలుసుకోవాలని కోరుకున్నాడు, కానీ తాను *బహుమానము పొందడానికే* సువార్తను ప్రకటించాడనే భావన వారికి కలిగించకుండాయుండాలని కోరుకున్నాడు. మన గత పాఠము యొక్క వాక్యభాగములో తాను వారి సహాయమును బట్టి సంతోషించియున్నానని చెప్పాడు (4:10). తరువాత తాను అటువంటి సహాయము పైన ఆధారపడియుండలేదని జతచేసాడు (11, 13 వచనాలు). ఏదిఏమైనప్పటికి, తాను అభినందించనివాడిగా కనబడుకుండునట్లు, పౌలు వెంటనే వారు మంచి పని చేశారని జతచేసాడు (14 వచనం). వచనాలు 10 నుండి 20 వరకు పరిశీలించుచున్న మన ఈ పాఠమును కొనసాగిస్తూ పౌలు వారు యిచ్చిన బహుమానమునకై వారిని అభినందిస్తూ (14–16, 19 వచనాలు) మరియు సహాయమును పొందాలనే విషయమును నిరాకరిస్తూ ఆయన వెనుకకు ముందుకు వెళ్ళుటను మనము చూస్తాము (17ఎ వచనం).

ఈ పాఠమునకైన పేరేమనగా "ఇచ్చుట *మీకేమి* చేయును." యిచ్చుట విషయంలో మన దృష్టి పొందేవారికి నేను యిచ్చినది ఏమి చేస్తుందనే దానివరకే పరిమితం, యిచ్చువానికి అది ఏమి చేయును అనే దానిని గూర్చి కొద్ది పాటి ఆలోచనను కలిగియుంటాము. బైబిలు ప్రకారం, యిచ్చుట అనేది పొందేవానికంటే ఇచ్చువానికి ఎక్కువ మేలును జరిగించును (మలాకీ 3:10; లూకా 6:38; అపొస్తలుల కార్యములు 20:35; 2 కొరింథీయులకు 9:6–11 చూడు).

## పంచుకొనుటలోని ఆశీర్వాదము (4:14, 15)

14వ వచనమునుండి ప్రారంభించుదాము, పౌలు యిక్కడ, "అయినను నా శ్రమలో మీరు పాలుపుచ్చుకొనినది మంచిపని" అని చెప్పాడు. "శ్రమ"గా తర్జుమా చేయబడిన గ్రీకు పదము *thlipsis* యొక్క రూపము. 1:17లో "దుస్థితి" అని తర్జుమా చేయబడింది. గత పాఠములో జ్ఞాపకము చేసిన ప్రకారం యిది చాలా శక్తివంతమైన పదము. ఇది పరిస్థితుల యొక్క ఒత్తిడివలన కలుగు శ్రమలను లేదా "వ్యక్తుల యొక్క వైరము వలన ఆత్మకు భారమును కలిగించేదేనినైనా సూచించుచున్నది."[1] NIV దీనిని "నా ఇబ్బందులలో పాలుపంచుకొనినది మీరే" అని ఉంది. పౌలు యొక్క "సమస్యలు" ఖచ్చితముగా ఆర్థికపరమైనవి (18 వచనం చూడు).

అపొస్తలుని ఆర్థిక ఇబ్బందులను గూర్చి ఈ క్రింది వాటిని పరిగణలోనికి తీసుకొనండి.

పౌలు కొన్ని సార్లు తాను యింతకుముందు సువార్త ప్రకటించిన ప్రాంతాలనుండి సహాయమును పొందేవాడు, కొన్ని పొందియుండకపోయేవాడు. గతములో అది ఆయనకు పెద్ద సమస్యగా ఉండేదికాదు ఎందుకనగా అప్పుడు ఆయన డేరాలు కుట్టి జీవనం సాగించేవాడు. ఏది ఏమైనప్పటికి, నాలుగు సంవత్సరాలకు లేదా అటు తరువాత (అపొస్తలుల కార్యములు 24:27; 28:30 చూడు), పౌలు ఖైదీగా చెరలో యుంచబడ్డాడు, కాబట్టి పని చేయలేక పోయేవాడు. ఈ పరిస్థితి ఎవరిపై ఆధారపడని మనిషిని యితరుల యొక్క దాతృత్వముపై ఆధారపడేవిధంగా చేసింది. పౌలు యిటువంటి పరిస్థితులలో కొన్ని సార్లు, అసౌకర్యముగా ఉండలేదా? బహుశ యుండియుండవచ్చు.

నేను పౌలు యొక్క కృతజ్ఞతను వ్యక్తపరచుట గూర్చి చదువుచున్నప్పుడు నాకు ఒక ఆలోచన తట్టింది. అదేమనగా, ఫిలిప్పీనుండి పౌలుకు ఆ సహాయము చేరేటప్పటికి ఆయన యొక్క ఆర్థిక వనరులు ఖాళీ అయిపోయియుండవచ్చు. అందుకే ఆయన వారితో "నా శ్రమలలో మీరు పాలుపుచ్చుకొనినది మంచిపని" అని చెప్పాడు. "మంచి" అనే పదము (Gk.: *kalos*), "ప్రాథమికముగా మంచిదైన దానిని మరియు అటువలే, అందమైన, ఇంపైన, సుందరమైన అనువాటిని తెలియజేస్తుంది."[2] వెంటనే పౌలు, "మీరు అందమైన సరియైన దానిని చేసారు" అని చెప్పాడు.

ఏది ఏమైనప్పటికి 14వ వచనములో నేను నొక్కి చెప్పాలనుకున్న విషయం: "పాలుపుచ్చుకొను" వారు *పంచుకొనుటకు* మంచిది చేసారు. లేఖ యొక్క మొదటి భాగములో పౌలు వారు తన యొక్క గతములోను మరియు వర్తమానములోను ఆయనతో కూడ పంచుకొనియున్నారని పౌలు సూచించాడు (1:5, 7). *పాలుపంచుకొను* అను పదము 4:15లో కూడా ఉపయోగించబడింది: "... ఇచ్చు విషయములోను – పుచ్చుకొను విషయములోను మీరు తప్ప మరి ఏ సంఘపు వారును నాతో పాలివారు కాలేదని మీకే తెలియును." 14వ వచనములో "పాలుపంచుకొను" అనునది *sunkoinoneo* యొక్క రూపమునుండి, *koinonia* (సమిష్టిగా) అను క్రియా పదమును ముందు కలిగి, *sun* ("తో") అనే ఉపసర్గమును కలిగిన మిశ్రమ పదము*నుండి* తర్జుమా చేయబడింది. పౌలు యొక్క ఆర్థిక భారాన్ని వహించుటవలన ఫిలిప్పీయులు పౌలుతో సహవాసమును కలిగియుండిరి.

మీరు, నేను ప్రభువు పని కొరకు ఇచ్చినప్పుడు, అది మనకేమి చేయును. మొదటిగా, అది మనలను ప్రభువు యొక్క పనిలో *పాలుపంచుకొనులాగున* చేయును. మనమేపనికి సహకరించినప్పటికి ఆ పనిలో *పాలిభాగస్తులమౌతాము.* ఆ మంచి జరిగినప్పుడు వచ్చిన కథనము మనము వినినప్పుడు ఆ మంచి జరుగుటలో మన మన పాత్రయుందని – మనయొక్క ప్రాణాధారమైన – పాత్రను – మనము ఎరుగుదుము!

## సహకరించుటలోని సంతృప్తి (4:15, 16, 18ఎ)

ఆ దీవెనకు అతని సన్నిహితముగా సంబంధముగలదేదనగా, యితరులు సహాయం చేయబడ్డారని తెలుసుకొనుట. ఫిలిప్పియులు పౌలు యొక్క అభినందనను వ్యక్తపరుచుటను చదివినప్పుడు, వారు ఖచ్చితముగా సంతృప్తి చెందియుంటారు.

మనము మొదటి అధ్యాయమును చదివినప్పుడు, యీ ఒక్కసారి మాత్రమే ఫిలిప్పీయులు పౌలుకు సహాయము చేసిరని గమనించితిమి (1:5 చూడు). ఫిలిప్పీలో సంఘం స్థాపింపబడినది

మొదలుకొని లేక పది సంవత్సరములనుండి వారు చేస్తున్న సహాయమును అపొస్తలుడు బహుగా ఎరిగియున్నాడు:

> ఫిలిప్పీయులారా, సువార్తను నేను బోధింపనారంభించి మాసిదోనియలోనుండి వచ్చినప్పుడు ఇచ్చు విషయములోను పుచ్చుకొను విషయములోను మీరు తప్ప మరి ఏ సంఘపువారును నాతో పాలివారు కాలేదని మీకే తెలియును. ఏలయనగా థెస్సలొనీకలోకూడ మీరు మాటిమాటికి నా అవసరము తీర్చుటకు సహాయము చేసితిరి (4:15, 16).

ఆంగ్లములో 15 వచనము "మీకే తెలియును" అని ఆరంభమౌతుంది. ఈ పదము పౌలు "వారి యొక్క" దాదృత్వమును గూర్చి ఎరిగియున్నాడని, వారు కూడ ఆయనకు ఆ విషయం తెలుసునని ఎరిగియున్నారని అర్థమిచ్చుచున్నది. "బోధింపనారంభించి" గూర్చియైతే NASBలో సూచనను కలిగియున్నది: "అక్షరార్థముగా *ప్రారంభములో*." ఇది ఫిలిప్పీయులు ఎరిగియున్నంతవరకు సువార్త ప్రకటించుట ఆరంభించుటను సూచించవచ్చు. NIV దీనిని "మీరు సువార్తను ఎరిగిన దినాలలో" అని కలిగియుంది. ఏది ఏమైనప్పటికి ఈ మాటలు బహుశ పౌలు ఫిలిప్పీలో *ప్రారంభించిన* పని యొక్క నూతన దశగా సూచించబడింది (అపొస్తలుల కార్యములు 16:9–12; ఫిలిప్పీయులకు 1:5 చూడు).

15వ వచనములో పౌలు మాసిదోసియాను విడిచివెళ్ళుటను గూర్చి జ్ఞాపకము చేసాడు. ఫిలిప్పీ మాసిదోనియాలో ఉన్నది (అపొస్తలుల కార్యములు 16:12), అనగా ఇప్పుడున్న గ్రీసు దేశానికి ఉత్తర భాగము. పౌలు ఆ దేశమును విడిచివెళ్ళిన తరువాత ఆయన ఆ చాయకు వెళ్ళాడు, అనగా ఇప్పుడు గ్రీసు దేశమునకు దక్షణ భాగము. అక్కడ ఆయన ఎథెన్స్‌లోను మరియు కొరింథీలోను సువార్తను ప్రకటించాడు (అపొస్తలుల కార్యములు 17:15–18:11). పౌలు ఫిలిప్పీయులకు యిలా చెప్పాడు, "... మాసిదోనియాలోనుండి వచ్చినప్పుడు ఇచ్చు విషయములోను పుచ్చుకొను విషయములోను మీరు తప్పమరి ఏ సంఘము వారును నాతో పాలివారు కాలేదని మీకే తెలియును." పౌలు కొంథీలోయుండగా ఫిలిప్పీలోని క్రైస్తవులు పౌలుకు సహాయమును – పంపిరని మనము 2 కొరింథీయులకు 11:8, 9 బట్టి ముగించవచ్చు.

ఏది ఏమైనప్పటికి 2 కొరింథీయులకు 11:8, 9లో పౌలు కొరింథీలో యుండగా పొందిన సహాయాన్ని గూర్చి వ్రాసినప్పుడు ఆయన ఒక్కటికంటె ఎక్కువ "సంఘాలను" సూచించాడు. అయితే 4:15లో "... *మీరు తప్ప* మరి ఏ సంఘపువారును నాతో పాలివారు కాలేదని" చెప్పినప్పుడు పౌలు యొక్క అర్థమేమి? రచయితలు "ఇచ్చుట మరియు పుచ్చుకొనుట" పదాలపై ప్రత్యేకమైన అర్థమును యుంచుట ద్వారా వివరించుటకు ప్రయత్నము చేసిరి. కొందరు ఫిలిప్పీయులు పౌలుకు ఆర్థిక "సహాయమును" అందించి "ఆత్మీయ" సహాయాన్ని పుచ్చుకొనిరని చెప్పారు. మరికొందరు, ఫిలిప్పీయులు పౌలుకు "సహాయమును" అందించి, "రశీదును" పొందిరని ముగించిరి. నేను ఈ వివరణలు చదివినప్పుడు "పౌలుకు సహాయాన్ని పంపిన ఏ సంఘము విషయములోనైనా ఈ రెండు వాధనలు కూడా సత్యమైనవి కావని నేను అనుకొనుచున్నాను?" "యిచ్చుట మరియు పుచ్చుకొనుటకైన" సాధారణమైన అర్థమేమనగా ఫిలప్పీయులు సహాయమును యిచ్చిరి, పౌలు దానిని పుచ్చుకొన్నాడు.

అది ఇంకను "మీరు తప్ప" అనే చిక్కుముడిని కలిగియుంది. బహుశ ఫిలిప్పీలోయున్న

సంఘము మాత్రమే తనకు పొందికగా సహాయము చేసినదని, తన పరిచర్య సంబంధమైన ప్రయత్నాలలో *నిరంతరముగా* పాలిభాగస్తులైరని నొక్కి చెప్పియుండవచ్చు. "మీరు తప్ప" అనే ఈ మాటకు *స్పష్టమైన* అర్థమేదైనప్పటికి, ఫిలిప్పీలోని క్రైస్తవుల ద్వారా తనకు *విశిష్టమైన* సేవ అందించబడినదని పౌలు నొక్కి చెప్పుచున్నాడు.

పౌలు మాసిదోనియ విడిచివెళ్ళిన తరువాత ఫిలిప్పీయుల యొక్క సహాయమును గూర్చి ఆలోచిస్తున్నప్పుడు; ఆ దేశమును విడిచి వెళ్ళకమునుపే వారి యొక్క సహాయము ప్రారంభమైనదని ఆయనకు జ్ఞాపకము చేయబడినది. పౌలు ఫిలిప్పీనుండి వందమైళ్ళు, లేదా అంతకంటే ఎక్కువ రోమా రహదారిపై పశ్చిమదిశగా ఇగ్నేషియా మీదుగా, థెస్సలొనీకకు ప్రయాణము చేసాడు (అపొస్తలుల కార్యములు 16:39–17:1). అక్కడ ఆయన కొంత సమయము సువార్తను ప్రకటించి వారికి బోధించాడు (1 థెస్సలొనీకయులకు 2:9; 2 థెస్సలొనీకయులకు 3:8 చూడు) అయినప్పటికి ఫిలిప్పీనుండి సహాయాన్ని పొందాడు. "థెస్సలొనీకలో కూడ మీరు మాటిమాటికి నా అవసరము తీర్చుటకు సహాయము చేసితిరని" వ్రాసాడు (ఫిలిప్పీయులకు 4:16).

దీని గూర్చి ఆలోచించినప్పుడు, ఇది ఎంతో అద్భుతముగా ఉంది. ఫిలిప్పీలో ఉన్న సంఘము చిన్నది మరియు విశ్వాసములో శిశువంటిది. బైబిల్ మరియు ప్రాపంచిక చరిత్ర ప్రకారము ఆ ప్రాంతములోని పౌరులు ఆర్థికముగా ఇబ్బందిపడుచున్నారు (2 కొరింథీయులకు 8:1–4 చూడు). థెస్సలొనీక పెద్దది, సంపదగల పట్టణము. అయినప్పటికి, ఫిలిప్పీలోయున్న క్రైస్తవులు అక్కడున్న పౌలుకు సహాయమును పంపిరి.

ఒక సంఘమునకు వేరే ప్రాంతాలలో పరిచర్య చేయుటకు ఇది ఎన్నడు ప్రతికూలమైన సమయం కాదు. మనము ఈ ప్రాంతములో "బలముగా నిలబడిన తరువాత అప్పుడు *యితర* ప్రదేశాలలో జరుగుతున్న పరిచర్య నిమిత్తము దేవుని యొక్క సహాయము పంపుదామనే" సభ్యులు కొన్నిసార్లు కారణములు తెలుపుతారు. "మనము సంఘ కూడిక కొరకు భవనము నిర్మించుకున్న వెంటనే" లేదా "మన సువార్తికుడికి జీతము చెల్లించగలిగిన వెంటనే" లేదా "మన అవసరాలు తీర్చుకున్న వెంటనే" *యితర* ప్రదేశాలలోని పాపములో నశించిన వారి కొరకు ఆలోచించుదాము అని ఒక సంఘము అనుకొనవచ్చు, కానీ ఫిలిప్పీలోయున్న సంఘము అలాంటి కారణములనేమి చూపించలేదు. ఫిలిప్పీ సంఘము చిన్నది మరియు ఆర్థికముగా వెనుకబడినప్పటికి, ఆ సంఘము వారు చేయగలిగినంత సహాయమును చేయుటను ప్రారంభించారు మరియు వారు ఆ సహాయమును ఒక దశాబ్దము కొనసాగించిరి. *ఇతరుల యొక్క* అవసరాలను ఆలోచించుట కంటె మరేదియు సంఘమును బలపరచుటకు ముఖ్యమైనది కాదు.

15వ వచనములోని "మీరు తప్ప" అను మాటలను మనము మరియొకసారి చూద్దాము. వారేమి చేసారు, యితరులేమి చేసారు అనేవాటిపై ఫిలిప్పీయులు ఆధారపడలేదు. వారు పౌలును ప్రేమించారు, ఎవరైనా చేసారా లేదా అని ఆలోచించకుండా వారు ఆయనకు సహాయము చేయుటకు నిశ్చయించుకొనిరి.

"నాకు సమస్తమును సమృద్ధిగా కలిగియున్నది. మీరు పంపిన వస్తువులు ఎపఫ్రొదితువలన పుచ్చుకొని యేమియు తక్కువలేక యున్నాను" (18ఎ వచనం) అని చదువుట ఈ సహోదరులకు తప్పక గొప్ప సంతృప్తిని కలిగిస్తూ యుండవచ్చు. "మీరు

పంపిన" అని తర్జుమా చేయబడినదాని యొక్క అక్షరార్థమేనగా మీవద్దనుండి వచ్చిన వస్తువులు (NASB యొక్క కొన్ని అచ్చులలో ముద్రించబడినట్టుగా), నిధులతో పాటు వారు బట్టలు మరియు యితర సామాగ్రిని కూడా పంపియుండవచ్చు. వారేమి పంపినప్పటికి, దానికీ ఫలితంగా పౌలు నాకు సమస్తమును సమృద్ధిగా కలిగియున్నది. "యేమియు తక్కువలేకయున్నాను, నేను వాటిలో కొన్నింటిని నా భవిష్యదవసరాలకొరకై మిగిలియున్నాయని" చెప్పాడు. యితరులకు మీరు సహాయము చేసారని తెలుసుకొనుటయనేది యిచ్చుట యొక్క దీవెన!

## పరలోకపు "ఖాతా" హెచ్చించబడింది (4:17, 18ఎ)

గతములో ఫిలిప్పీయుల వరములను గూర్చి జ్ఞాపకముచేస్తూ, పౌలు వారి యీవిని ఆశించి ఆలాగు చెప్పుటలేదని వారికి నొక్కి చెప్పాలనుకున్నాడు: "నేను యీవిని ఆపేక్షించి యీలాగు చెప్పుటలేదు గాని మీ లెక్కకు విస్తారఫలము రావలెనని ఆపేక్షించి చెప్పుచున్నాను" (17 వచనం). క్రైస్తవులను ఇచ్చుటకు ప్రేరేపించినటువంటి వాక్యభాగమేదైనా యుండినట్లైయితే అది ఇదే. దేవుడు, దైవావేశము కలిగిన రచయితల ద్వారా ఇచ్చునట్లు సమస్త క్రైస్తవులను ఆజ్ఞాపించాడు (1 కొరింథీయులకు 16:1, 2 చూడు). ఆయనకేదో అవసరముండి ఇట్లు చేయుట లేదుకాని (అపొస్తలుల కార్యములు 17:25 చూడు) మనకు అవసరమున్నది. ఇచ్చుట మనకేమి చేయునో దానిని బట్టి ఆయన మనమివ్వాలని కోరుచున్నాడు. ఫిలప్పీయులకు 4:17లోని పౌలు యొక్క మాటలకు LB ఈ అర్థాన్ని కలిగియున్నది: "నేను మీ యొక్క బహుమానమును అభినందించినను, నన్ను సంతోషపరచునదేమనగా, *మీరు* మీ దయనుబట్టి సాధించిన బహుమానము (ఫలము)" (నొక్కి చెప్పింది నాది).

NASBలో 17వ వచనములో "profit" అని తర్జుమాచేయబడినది "ఫలము" కొరకైన పదము. లెక్కలు చూచువారు ఖాతాపై వడ్డీని సూచించుటకు ఈ పదాన్ని ఉపయోగిస్తారు, మరియు 17వ వచనములో కూడా ఇది అదే ఉద్దేశముతో వాడబడింది. REB "మీ ఖాతాలో వడ్డి విస్తరించుచున్నది" అని ఉంది. నేను స్థానిక బ్యాంకులో ఖాతాను కలిగియుంటిని, ఆ బ్యాంకు నాకు చాలా తక్కువ శాతం వడ్డిని చెల్లిస్తుంది. ప్రతిరోజు ఆ బ్యాంకులోని నా ఖాతాలో ఉన్న నిల్వ ఒక సెంటు పెరుగుతుంది. ఫిలిప్పీయులు పౌలుకు సహాయము చేసినప్పుడు వారు "పరలోకములో వారి యొక్క నిదులను" జమా చేసుకుంటున్నారు (మత్తయి 6:20; 1 తిమోతి 6:17-19 చూడు). పౌలు వారికి వారి యొక్క "ఆత్మీయ బ్యాంకు" ఖాతా వడ్డిని పొందుతుందని చెప్పాడు. ఆయన నా యొక్క బ్యాంకు "ఖాతా" ప్రతిరోజు వడ్డిని పొందినట్లే, వారి యొక్క పరలోకపు "ఖాతా కూడా నిరంతరము వడ్డిని" పొందుతున్నదని సూచిస్తూ వర్తమాన కాలములో ఉపయోగించాడు.

ఇంగ్లీషు తర్జుమాలో యిది ఎల్లప్పుడు కనిపించదు, కానీ పౌలు తన "కృతజ్ఞతా" వచనమంతటిలో, వ్యాపారసంబంధమైన భాషను ఉపయోగించాడు:

- 15వ వచనములో పౌలు "... ఏ సంఘపువారును నాతో పాలివారు కాలేదని" చెప్పాడు. "పాలివారుగా" తర్జుమా చేయబడిన గ్రీకు పదము "భాగస్వామ్యం కలిగియుండుట"[3] అని తర్జుమా చేయవచ్చు. ఫిలిప్పీయులు పౌలుతో కూడ

ఆత్మీయ "భాగస్వామ్యులు" అయిరి. Avon Malone 15వ వచనమును ఈ విధముగా వ్యాఖ్యానించాడు: "ఏ సంఘపువారు నాతో వ్యాపారము చేసియుండలేదు ..."[4]

- భాగస్వామ్యమనేది ఖచ్చితమైన లెక్కలను కోరుకుంటుంది. అందువలననే, 15వ వచనములో పౌలు "ఇచ్చుచు పుచ్చుకొనుట" అనే విషయమును సూచించాడు. Jac Muller ప్రకారము యిది వ్యాపార పదము, మరియు ఖర్చు, రాబడిల యొక్క ఖాతాను తెలియజేస్తుంది.[5] TEV "లాభనష్టాలు" అని కలిగియుంది, Arndt మరియు Gingrich ఆర్థిక సంబంధమైన ఖాతా ప్రకారం "జమా ఖర్చులు"[6] అను మాటను ఉపయోగించారు.
- 17 వచనములో, పౌలు లెక్కల పదజాలములో వారి ఖాతాకు వడ్డి జమా అవుతూ వారి నిల్వను పెంచుతున్నట్టుగా మాట్లాడుటను చూస్తాము. CJB "మీ ఖాతా యొక్క నిల్వను పెంచుదానికొరకు ఆపేక్షించుచున్నాను" అని ఉంది.

"నాకు సమస్తమును సమృద్ధిగా కలిగియున్నది. మీరు పంపిన వస్తువులు పుచ్చుకొని యేమియు తక్కువ లేకయున్నాను" అని 18వ వచనం మొదటి భాగంలో చెప్పినప్పుడు, పౌలు వర్తక సంబంధమైన భాషను శిఖరాగ్రమునకు చేర్చెను. పుచ్చుకొని యేమియు తక్కువలేకయున్నాను (*apecho panta*)గా తర్జుమా చేయబడిన గ్రీకు పదము అనునది "పుచ్చుకొనుటలో ఉపయోగించబడిన సాంకేతికపరమైన వ్యక్తీకరణ."[7] "ప్రారంభ శతాబ్దములో వారు పూర్తిగా చెల్లించబడ్డారు అని సూచించుటకు లెక్కచీటిపై వ్రాసారు."[8] NRSV "నాకు పూర్తిగా చెల్లించబడింది" అని ఉండగా, TEV "మీరు పంపినవాటన్నిటికి ఇదిగో నా రశీదు, దీని అర్థమేమనగా మీరు నాకు చెల్లించవలసిన బాకీయంతయు చెల్లించబడింది, కాబట్టి యింకా పంపవలసిన అవసరము లేదు."

లెక్కల అధికారి పరిభాషను ఉపయోగించుట ద్వారా, పౌలు ఈ లోక సంబంధమైన ఆర్థిక లావాదేవీలకు వారి యొక్క బహుమానమును – స్థాయికి తగ్గించుటకు ప్రయత్నించుచున్నాడా? కాదు, ఆయన నేటి కొందరు చేసినట్టు తాను కూడ అలంకారములను ఉపయోగించుట ద్వారా ఆనందాన్ని పొందుతున్నాడు. అపొస్తలుని యొక్క అలంకారిక భాష వారి సత్క్రియలను దేవుడు నమోదు చేసాడని మరియు వాటిని ఎన్నటికి మరువడని (హెబ్రీయులకు 6:10) వారికి నమ్మిక కలిగించుటకు ఒక మార్గము మాత్రమే. వారికి ప్రతిఫలము ఇచ్చుటలో దేవుడు ఎన్నడును విఫలమవడు (1 కొరింథీయులకు 3:8బి) – మరియు ఆ ప్రతిఫలము వారు చేసిన దానికి చెందియుండును.

దేవుని ఉద్దేశమును నెరవేర్చుటకు మనము కూడ ఇచ్చినట్టయితే మనము అదే నమ్మికను కలిగియుందుము. అదే ఇచ్చుటలో గల ఒక ఆశీర్వాదము!

### ప్రభువునకు "బలియర్పణ"! (4:18బి)

ఇచ్చుట అనే అంశము ఆవర్జా పుస్తకపు పుటలోనుండి తొలగిపోవునని ఏ ఒక్కరు అనుకొనకూడదని పౌలు కోరుకున్నాడు. ఆయన వెంటనే వ్యాపార వాగ్బాహుళ్యమునుండి

మత సంబంధమైన పరిభాషకు మారాడు: “అవి మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమును ఇష్టమునైన యాగమునై యున్నవి” (18బి వచనం).

ప్రభువుకు అర్పించిన బలులును మరియు యాగములును పాత నిబంధన అలంకారములనుండి తీసుకొనబడియున్నాయి. ఉదాహరణకు, బలియర్పణ యొక్క దూపము మనోహరమైన సువాసనగా దేవునికి అంగీకారమైనవిగా యుండనట్లు అర్పించవలసియున్నవి (ఆదికాండము 8:21; లేవీయకాండము 1:9, 13, 17). మిమ్ములను సంతోషపెట్టు సువాసనను గూర్చి ఒక క్షణం ఆలోచించండి. మీరు పరిమళమైన సువాసనగల పూల గురించి ఆలోచించియుండవచ్చు ... లేదా మీ శ్రీమతి ఉపయోగించే అత్తరు గురించి ... లేదా మీ చిన్న బిడ్డలు స్నానము తరువాత వారివద్ద వచ్చే తియ్యని సువాసనను గూర్చి ఆలోచించియుండచ్చు. యిప్పుడు *దీనిని* ఆలోచించుడి: మీరు ఆయన ఉద్దేశము కొరకు ఇచ్చుటకంటే ఏదియు మంచి “సువాసనను” వెదజల్లదు – ఏదియు – ఆయనకు సంతోషమును ఇవ్వదు.

పౌలు “ఇష్టమైన యాగము” అనే మాటను ఉపయోగించాడు. క్రైస్తవులందరు యాజకులైయుండి ప్రభువుకు అర్పణలు చెల్లించవలసినవారైయున్నారు (1 పేతురు 2:5, 9). పాత నిబంధనలో మోషే పాపమునకు బలులను (లేవీయకాండము 4:2, 3 చూడు) మరియు కృతజ్ఞతలు తెలుపుటకై మరియు మహిమపరచుటకై బలియర్పణలు చెల్లించేవాడు (లేవీయకాండము 17:11, 12 చూడు). మనము ఇప్పుడు పాపము కొరకై బలిని అర్పించలేము, సిలువపై యేసు దానిని చేసియున్నాడు (హెబ్రీయులకు 9:26; ఎఫెసీయులకు 5:2 చూడు). ఏదిఏమైనప్పటికి, మనమిప్పుడు కృతజ్ఞతార్పణ మరియు స్తుతి అర్పణలు మనకు మనమై అర్పించవచ్చు (రోమీయులకు 12:1; హెబ్రీయులకు 13:15, 16; ఫిలిప్పీయులకు 2:17 చూడు). క్రీస్తు పని నిమిత్తము ధారాళముగా యిచ్చుట ద్వారా మనము దానిని చేయు మార్గమైయుంది (ఫిలిప్పీయులకు 4:18).

18 వచనములో పౌలు ఫిలిప్పీయులకు ఒక గొప్ప మెప్పును యిచ్చాడు. బలియర్పణలనేవి ప్రజలు అర్పింపగలవాటిలో శ్రేష్ఠమైనవి. అప్పుడే అవి దేవునికి అంగీకారములై యిష్టమైనవై యుంటాయి (మలాకీ 1:6–8). అందువలననే, మీ “బలియర్పణలు – మనోహరమైనవి, సువాసనయు, దేవునికి ప్రీతికరమును ఇష్టమునైన యాగములైయున్నవి” అని ఫిలిప్పీయులకు చెప్పినప్పుడు, ఆయన వెంటనే “శ్రేష్ఠమైనవాటినే పంపియున్నారని చెప్పుచున్నాడు!” మనము కూడ మన యజమానికి ఎల్లప్పుడు మేలైనవాటినే ఇవ్వాలి.

పౌలు ఇచ్చుటను దాని యొక్క ఉన్నతమైన స్థానానికి హెచ్చించియున్నాడు. చివరిగా అపొస్తలుడైన పౌలు ఫిలిప్పీయులు ఇచ్చిన బహమానము తనకంటే ప్రభువునకే ఎక్కువ అయియున్నదని వారు అర్థము చేసుకోవాలని కోరుకున్నాడు (మత్తయి 10:40–42; 25:31–40; అపొస్తలుల కార్యములు 9:3–5 చూడు). ఆయన మాత్రమే వెంటనే పుచ్చుకొనువాడుగా కనిపించుచున్నాడు కాని తుదకు తండ్రియైన దేవుడు దాని యొక్క గ్రహీత. మనము ప్రభువునకు యిచ్చునవి యిచ్చుటలోని దీవెనలలో ఒకటయియుందని తెలుసుకొనుటయే.

## ప్రతి అవసరము తీర్చబడింది (4:19)

ఫిలిప్పీయులు పౌలు యొక్క అవసరాలను గూర్చి శ్రద్ధ వహించారు. ఇప్పుడు అపొస్తలుడు, వారి అవసరాలను దేవుడు చూచుకొంటాడని వారు తెలుసుకోవాలని కోరుకున్నాడు. 19వ

వచనము బైబిల్ యొక్క గొప్ప వాగ్దానము: "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును." Dwight Pentecost ఈ వచనాన్ని "యుగయుగాలుగా దేవుని పిల్లల పాదాల క్రింద బండగా ఉంది"[9] అని అన్నాడు. పౌలు యిక్కడ వాస్తవాన్ని వ్యక్తపరచుచున్నాడా లేదా తన కోరికను వ్యక్తపరుస్తున్నాడా అనే ప్రశ్న ఉంది. చేవ్రాత ప్రతులు వాస్తవమనే[10] – విషయానికి అనుకూలంగా ఉన్నాయి అందువలననే – NASB "దేవుడు *తీర్చును*" అని తర్జుమాను కలిగియుంది.

ఈ వచనము "కాగా" (మరియు) అనే మాటతో ప్రారంభమగుచున్నది. ఈ మాట ఈ వచనాన్ని యింతకు ముందటి వచనముతో ముడిపెడుతుంది: ఫిలిప్పీయులు పౌలు కొరకు బహుమానమును ఇచ్చుటలో దాతృత్వము కలిగియున్నారు కాబట్టి దేవుడు కూడ వారిని గూర్చిన శ్రద్ధ విషయంలో ధారాళముగా ఉన్నాడు. మనకు లభించిన పాఠమేమనగా, మనము గనుక ఫిలిప్పీయులవంటి నిస్వార్థముగా ఇచ్చుటవంటి అలవాటను కలిగియున్న*ట్టయితే* దేవుడు మన అవసరాలను కూడ తీర్చును. "ఇచ్చుటకు మూసుకొనిపోయిన చేయి, పుచ్చుకొనుటకు కూడ ముసికొనిపోవును, అలాగే ఇచ్చుటకు తెరచిన చేయి పుచ్చుకొనుటకు కూడ సిద్ధపరచబడును."[11]

అటు తరువాత, "నా దేవుడు" అను మాటకు వచ్చాడు. పౌలు తరుచుగా ఆ మాటను వాడినాడు. యిది వ్యక్తి యొక్క వ్యక్తిగతమైన నమ్మకము వ్యక్తీకరణ మరియు వ్యక్తిగతమైన భావము. "నా దేవుడు" అని చెప్పిన వెంటనే పౌలు, "ప్రతి *మీ అవసరమును* తీర్చును" అని అన్నాడు.

దేవుడేమి చేయును? "దేవుడు మీ సమస్త అవసరములు తీర్చును." మనకేమేమి అవసరమో ప్రతీది దేవుడిచ్చునని దీనియర్థమా? కాదు. ఎవరో ఒకరు, ఆయన మన "అవసరాలను" తీర్చును కానీ "మనకోరికలను" కాదు అని అన్నారు. మనకు నిజముగా కావలసినవాటిని, మనకు మేలైన వాటిని దేవుడు మనకిచ్చును. Earl Palmer యిలా వ్రాసాడు, "దేవుడు మనమేమవాలని కోరుకొనునో దానిని బట్టి మన అవసరాలు నిర్వచించబడ్డాయి తప్ప మనమేమవలాననుకుంటామో దానిని బట్టి కాదు."[12]

మనకు అనేకమైన అవసరాలుంటాయి, కానీ కొన్ని మాత్రమే ప్రాథమికమైన అవసరాలకు సంబంధించినవి. మనస్తత్వ శాస్త్రవేతలు మరియు సలహదారులు మనుష్యుని యొక్క ప్రాథమిక అవసరాలను అనేక విధాలుగా వ్యక్తపరిచారు, కానీ ఈ క్రిందనున్న జాబితా మన ఉద్దేశాలను నెరవేర్చును:[13]

- భౌతిక అవసరాలు – ఆహార అవసరాలు, బట్టలు, నీడ, మరియు జీవితానికి అత్యంత అవసరమైన ఇతరములు.
- భౌతికమైన భద్రత – అనగా భవిష్యత్తులోని అవసరాలు తీర్చబడతాయనే హామి.
- భావాలకు సంబంధించిన భద్రత – అనగా అంగీకరించబడినామనే భావన.
- జీవితమునకు ఒక లక్ష్యము – అవసరమనే భావన యొక్క అవసరము.
- ఒకని సామర్థ్యమును వృద్ధి చేసుకొనే అవకాశము – ఎదిగే అవసరము.

దేవుడు ఈ అవసరములన్నింటిని సమకూర్చునని తెలుసుకొనుట ఎంతో అద్భుతము:

- భౌతిక అవసరాలు – మనము ఆయన చిత్తమును నెరవేర్చినట్టయితే దేవుడు మన జీవిత యొక్క అవసరాలను నెరవేర్చునని వాగ్దానము చేసాడు (మత్తయి 6:33).
- భౌతికమైన భద్రత – భవిష్యత్తులో కూడ దేవుడు మనలను గూర్చి శ్రద్ధ కలిగియుండునని వాగ్దానము చేసాడు (మత్తయి 6:34; ఫిలిప్పీయులకు 4:6 చూడు).
- భావాలకు సంబంధించిన భద్రత – దేవుడు మనకు బేషరతు ప్రేమను అందించాడు (రోమీయులకు 5:8; 8:35, 39 చూడు).
- జీవితమునకు ఒక లక్ష్యము – క్రైస్తవుడైయుండుట మనము జీవించుటకు కారణమును అందించుచున్నది (ఫిలిప్పీయులకు 1:21; ఎఫెసీయులకు 2:10).
- ఒకని సామర్థ్యమును వృద్ధిచేసుకొనుటకు గల అవకాశమువలన – మనము క్రీస్తునందు సంపూర్ణులమగుదుము (ఎఫెసీయులకు 4:15; కొలొస్సయులకు 1:28 చూడు).

దేవుని హృదయములో ముందుగా మనకొరకైన ఏర్పాటు ఏమనగా, ఆయన కుమారుడు మరియు రక్షణ వాగ్దానము. "గొప్ప హృదయము – క్షమాపణకై, సమాధానముకై, ఆత్మీయ శక్తికై ఆపేక్షించునని" Malone సూచించాడు.[14] ఇవన్ని కూడ దేవునిచే తీర్చబడును! యింకా ముందుకు వెళ్ళితే, దేవుని ఆత్మీయ వ్యవస్థలు తదితర విషయాలలో కూడ ఆయన వ్యవహరించును (తీర్చును) అనేదానికి హామియైయున్నది: "తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?" (రోమీయులకు 8:32). Pentecost ఈ వచనముపై ఈ క్రింది విధముగా వ్యాఖ్యానించాడు:

> నేను ఒక మంచి బంగారు నగల దుకాణానికి వెళ్ళి వారి సుందరమైన నగలలో ఒక వజ్రాన్ని కొనవలసిన వాడినైతే, నేను దానిని చుట్టడానికి ఒక పేపరు ముక్కను అడిగితే వారు నొచ్చుకొనరని నేను ఖచ్చితముగా చెప్పగలను. పరలోకమును దానితో పాటు సమస్తమును మనకనుగ్రహించిన దేవుడు, మన భౌతికమైన అవసరాలను తీర్చుట పెద్ద విషయముగా ఎంచడు.[15]

దేవుడు మన తాత్కాలిక మరియు ఆత్మీయ అవసరాలను సమకూర్చును గనుక మనము మన ఉద్యోగాలను విడిచివేయాలా, మనకు కలిగినవాటినన్నింటిని ఇచ్చివేసి "ఆయనపై ఆధారపడాలా"? కాదు. మన ఉద్యోగాలు మరియు ఆస్థులు ఇవన్నియు దేవుడు మనకు ఏర్పాటుచేసిన వాటిలో భాగాలు (యాకోబు 1:17 చూడు). "దేవుడు మీకిచ్చినవాటిని అమితవ్యయం చేసుకొని … దేవుడొచ్చి మన అవసరాలను తీర్చాలని ఆశించుట అవివేకం."[16] ప్రభువు, మనము పని చేయాలని (2 థెస్సలొనీకయులకు 3:10) మరియు మనకు మనమే మరియు ఇతరులకు మనమేమి చేయగలమో దానిని చేయాలని కోరుకొనుచున్నాడు

(ఎఫెసీయులకు 4:28; 1 తిమోతి 5:8). అదే సమయంలో, దేవుడు మనలను చూచుచున్నాడని గ్రహించుట అద్భుతము కాదా? మనకు అవసరమున్నవాటిని మనము కలిగియుండునట్లు చేయును.

ఇది ఒక ప్రశ్నను లేవనెత్తుతుంది: *ఏవిధముగా* దేవుడు మన అవసరాలను తీర్చును. ముందుగా సూచించిన ప్రకారం, ఆయన మనము పని చేయుటకు అవసరమైన సామర్థ్యమును మరియు అవకాశమును కల్పించును. ఇతర మార్గములు కూడ జ్ఞాపకము చేయబడ్డాయి; ఉదాహరణకు, దేవుడు పౌలు యొక్క అవసరాలను వేరేవారి ద్వారా తీర్చినాడు (ఫిలిప్పీయులకు 4:18), మనయెడల కూడ ఆయన అట్లే చేయును గాక. మరలా, ఆయన మనందరికి తన నిరంతర దైవసంరక్షణను వాగ్దానము చేసాడు (రోమీయులకు 8:28). అప్పుడు ఆయన తన వ్యక్తిగతమైన ప్రేమద్వారా ఎల్లప్పుడు, ఎల్లప్పుడు, ఆయన మన ఆత్మీయ అవసరాలను తీర్చును (రోమీయులకు 8:39). దేవుడు మన అవసరాలను ఎట్లు తీర్చునని అర్థము చేసుకొనుట ముఖ్యమైన విషయము కాదు కానీ, ఆయన చేయగలడని నమ్ముట, మరియు ఆయనయందు విశ్వసించుట – నేర్చుకొనుట ప్రాముఖ్యమైనది.

నిజముగా దేవుడు మన అవసరాలన్నింటిని తీర్చ సామర్థ్యము గలవాడా? 19వ వచనము “తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో” అనే వాక్య భాగము కొనసాగుచున్నది. “మహిమలో” అనే పదము “ప్రతి అవసరతను తీర్చును” అనే క్రియను సవరిస్తుందా లేక నామ వాచకమైన “ఐశ్వర్యమును” (మహిమా ఐశ్వర్యము) అని సవరిస్తుందా లేక (మహిమగల స్థలమైన) పరలోకము సూచించుటకు ఉపయోగించబడిందా అనే విషయముపై వ్యాఖ్యాన కర్తలు తర్కించిరి. ఏదిఏమైనప్పటికి, వాక్యభాగము దేవుని వనరులు మహిమగలవని సూచించుచున్నది – ఎందుకనగా అవి *వాడబారనివి.*

> దేవుడు తన అసంఖ్యాకమైన పిల్లల అనేక అవసరాలను తీర్చగలడు ఎందుకనగా అతని మహిమగల సంపద అపారం. తక్కువ నిధులు కలిగిన ఒక వ్యక్తి తన యొక్క నిధులు వేరు వేరు కారణాలకు ఇచ్చుట ద్వారా తరిగిపోవుట చూచును; కానీ ఒక మనుష్యుడు అపరిమితమైన నిధులు కలిగియుంటే అట్టివాడు మితములేకుండా ఇచ్చును, మరియు తాను ఇచ్చుటవలన ఎటువంటి తగ్గుదల యుండదు. దేవుడు అపారమైన మహిమగలవాడు కాబట్టి, దేవుడు అపరిమితమైన అవసరాలకు ఇచ్చును, అయినను యింకను అపరిమితముగా మిగిలియుండును.[17]

కాబట్టి, దేవుడు “మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నింటి కంటెను అత్యధికముగా చేయశక్తిగలవాడు” (ఎఫెసీయులకు 3:20)! Warren Wiersbe యిలా వ్రాశాడు,

> ఫిలిప్పీయులకు 4:18 మరియు 19 మధ్య ఆసక్తికరమైన వ్యత్యాసము కలదు. మనము పౌలుకు అర్థము చెప్పవలసినవారమైతే మనము దీనిని ఈ క్రింద విధముగా వివరించెదము: “మీరు నా అవసరాలను తీర్చారు కాబట్టి దేవుడు మీ అవసరాలను తీర్చబోవుచున్నాడు. మీరు నేను కలిగియున్న ఒక అవసరాన్ని తీర్చారు, కానీ నా దేవుడు *మీ* అవసరాలన్నింటిని తీర్చును. మీరు మీ పేదరికమునుండి ఇచ్చారు, కానీ దేవుడు తన మహిమా *ఐశ్వర్యమునందు* మీ అవసరాలను తీర్చును!”[18]

మనము ఈ గొప్ప వాక్యభాగముగుండా పూర్తిగా వెళ్ళియుండలేదు. వచనము యొక్క ముగింపులోని ప్రధానమైన మాటలను మనము కోల్పోకూడదు: "క్రీస్తు యేసునందు." 4:19లోని దివ్యమైన వాగ్దానము "క్రీస్తు యేసునందు" ఉన్నవారికి "క్రీస్తు యేసునందు" నెరవేరింది: ఎవరైతే ఆయనలోనికి బాప్తిస్మము పొందిరో మరియు ఆయనయందు నివసించుచున్నారో వారికి మాత్రమే (రోమీయులకు 6:3, 4; గలతీయులకు 3:26, 27; కొలొస్సయులకు 2:6). Pentecost దీనిపై కాలానుసారమైన వ్యాఖ్యానమును చేసాడు:

> వాగ్దానము ... విధేయతను కోరుకుంటుంది. దేవునికి విధేయులు కాకుండా వాగ్దానము యొక్క నెరవేర్పును అడుగుట అహంకారము. ఇట్టిది విశ్వాసలేమిని కనపరచును ...
>
> ... ప్రభువు, "నా తండ్రి ఆకాశ పక్షులను మరియు గడ్డిని గూర్చి శ్రద్ధను వహించువాడు; కానీ *మొదట* దేవుని రాజ్యమును వెదకుడి అప్పుడన్నియు మీకు అనుగ్రహింపబడును" అని జనసమూహమునకు చెప్పాడు.
>
> మన జీవితాలలో క్రీస్తుకు సరియైన స్థానం లేకపోయినా, మరియు మనము దేవుని చిత్తముతో సరియైన సంబంధము కలిగియుండకుండినా, "దేవుడు [మన] అవసరాలను తీర్చును అని చెప్పుట అహంకారమగును." ...[19]

ఏది ఏమైనప్పటికి, మనము తన సంకల్పము చొప్పున చేయుటకు – మరియు మనమివ్వవలసిన ప్రకారము ఇచ్చుటకు సమర్పించుకొన్నట్టయితే – ఆయన మన ప్రతి అవసరాలను తీర్చును అని వాగ్దానము చేసాడు. ఇచ్చుటలో గల గొప్ప ఆశీర్వాదమదే.

## దేవుడు మహిమపరచబడినాడు (4:20)

పౌలు 4:19 యొక్క ఆసక్తికరమైన ముగింపు ఆలోచనకు చేరుకున్నదానిని బట్టి ఆయన తన స్తుతి వాక్యమును అదుపుచేసుకొనలేకపోయెను: "మన తండ్రియైన దేవునికి మహిమకలుగును గాక" (4:20ఎ). పౌలు "నా దేవుడు" అని మాట్లాడాడు; ఇప్పుడు ఆయన తన యొక్క పాఠకులతో కూడ చేరి: "మన దేవుడు" అని అన్నాడు. *వారి* దేవుడు "మహిమ ఐశ్వర్యమును" (19 వచనం) యిచ్చాడు; కాబట్టి, దేవుడు ప్రతిఫలముగా, మహిమను స్వీకరించువాడైయున్నాడు.

"Forever and ever" అని ఆంగ్లములో ఉన్న వాక్య భాగము మూల భాషలో తెలుగు తర్జుమాలో ఉన్నట్టే "యుగయుగములు" అని ఉంది. ఆనాటి ప్రజలు నిత్యత్వమును ఒక యుగము తరువాత ఒక యుగము ఇలా అంతము లేకుండ మానవుని యొక్క గ్రహింపు ఆవలి వరకు విస్తరించుటయైన ఏకైక మార్గము ద్వారా నిత్యత్వమును గ్రహించగలిగిరి. దేవుడు *ఎల్లప్పుడు* మహిమపరచబడాలి. మనము దానిని చేయుటకుగల ఒక మార్గము, మనమివ్వవలసిన ప్రకారమిచ్చుట. దేవునిని మనము మహిమపరచుటయనేది ఇచ్చుటవలనైన ఒక ఆశీర్వాదమని తెలుసుకొనుట!

20వ వచనము "ఆమేన్" అను మాటచే ముగించబడుచన్నది: "అగునుగాక" లేదా "ఇది సత్యము." పౌలు వ్రాసినది సందేహము లేకుండా ఖచ్చితమైనదై ఉండి ప్రశ్నింపలేనిదిగా యుంది! "మన తండ్రియైన దేవునికి యుగయుగములకు మహిమ కలుగును గాక. *ఆమేన్.*"

## ముగింపు

ప్రభువు ఆజ్ఞాపించిన ప్రకారము ఇచ్చినప్పుడు మనదగు అనేకమైన ఆశీర్వాదములను మనము లెక్కించియున్నాము. ఫిలిప్పీయులు ఈ ఆశీర్వాదములను పొందుటకు ఇచ్చియున్నారా? బహుశ కాకుండకపోవచ్చు. వారు కేవలము పౌలును ప్రేమించిరి. ఆయన ఎక్కడున్నాడో, ఆయన అవసరాలేమిటో వారు తెలుసుకొనినప్పుడు వారు ఆయనకు సహాయమును పంపిరి. వారి దాతృత్వమునకు ప్రతిఫలముగా వచ్చు ప్రయోజనాలను తెలుసుకొని బహుశ వారు ఆశ్చర్యమునకు గురియైయుండవచ్చు:

- వారు పంచుకొనుటవలన వచ్చిన ఆశీర్వాదమును కలిగియుండిరి.
- ఇతరులకు సహకరించుటలో సంతృప్తిని వారెరిగిరి.
- వారు వారి యొక్క పరలోకపు "ఖాతాలో" సమకూర్చుకొంటున్నారు.
- వారి యీవి దేవునికి ప్రీతికరమైన "యాగము."
- దేవుడు ప్రతి అవసరమును తీర్చుననే వాగ్దానమును కలిగియుండిరి.
- ప్రతిఫలముగా, దేవుడు మహిమపరచబడ్డాడు.

దానిని సందేహించకు: ఇచ్చుట ఫిలిప్పీయులకు ఏమి జరిగించెనో అదియే మీకును జరుగును అనే ఈ మాటను గూర్చి ఎప్పుడూ సంశయమును కలిగియుండకుడి! "ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడును" (లూకా 6:38).

ఏది ఏమైనప్పటికి, మొదట నిన్ను నీవు ప్రభువునకు సమర్పించుకొనవలెను (2 కొరింథీయులకు 8:5బి చూడు). "క్రీస్తునందున్నవారికి" మాత్రమే ఈ దీవెనలని గుర్తుంచుకొనుడి. పశ్చాత్తాపపడ్డ విశ్వాసిగా క్రీస్తులోనికి బాప్తిస్మము పొందియుండక పోయినట్టయతే (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38; గలతీయులకు 3:26, 27), నేడే దానిని చేయండి.

---

సూచనలు

[1]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words,* ed. John R. Kohlenberger Ill (Minneapolis: Bethany House Publishers, 1984), 30-31. [2]Ibid., 494. [3]Alfred Marshall, *The Interlinear Greek-English New Testament* (London: Samuel Bagster & Sons Ltd., 1958), 788. [4]Avon Malone, *Press to the Prize* (Nashville: 20th Century Christian, 1991), 121. [5]Jac J. Muller, *The Epistles of Paul to the Philippians and to Philemon,* The New International Commentary on the New Testament, ed. F. F. Bruce (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1955), 149. [6]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 2d ed., rev. William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: University of Chicago Press. 1957), 204. [7]John A. Knight, *Beacon Bible Expositions,* vol. 9, *Philippians, Colossians, Philemon* (Kansas City, Mo.: Beacon Hill Press, 1985), 122. [8]Pat Edwin Harrell, *The Letter of Paul to the Philippians,* The Living Word Commentary series, ed. Everett Ferguson (Austin: R. B. Sweet Co., 1969), 147-148. [9]J. Dwight Pentecost, *The Joy of Living:*

*A Study of Philippians* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1973), 239. [10]Gerald F. Hawthorne, *Word Biblical Commentary*, vol. 43, *Philippians,* ed. David A. Hubbard and Glenn W. Barker (Waco, Tex.: Word Books, 1983), 208. Hawthorne యొక్క వ్యాఖ్యానము కోరికయనే ఆలోచనకు అనుకూలిస్తుంది. కానీ గమనిక, “ఒకడు సమాధానముకొరకు పూర్తిగా వ్రాత ప్రతుల సాక్ష్యం పై ఆధారపడాలంటే ‘ఆయన నింపును …’ అనేదానిని కోరుకుంటాడు.”

[11]Wendell Winkler, “Christian Fellowship; God Will Provide; Saints in Caesar’s Household; Salutations and the Benediction,” *A Homiletic Commentary on the Book of Philippians,* ed. Garland Elkins and Thomas B. Warren (Memphis: Getwell church of Christ, 1987), 285. [12]Earl F. Palmer, *Integrity, in a World of Pretense: Insights from the Book of Philippians* (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 176. [13]David L. Roperచే ప్రచురితము కానీ వ్యాఖ్యానము: “జీవితము యొక్క సవాలుపై విజయం” అను దానినుండి సంగ్రహించబడింది. ఈ జాబితా అనేకమైన సలహాల పుస్తకముల పై ఆధారపడింది. [14]Malone, 122. [15]Pentecost, 245. [16]Ibid., 244. [17]Ibid. [18]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 99. [19]Pentecost, 243-44.